RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

సంపుటి :21 సంచిక 68 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి సోమవారం 9-3-2026 పేజీలు :8 వెల: 1-00

https://netimanadesam.com/

**రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో స్టోర్స్‌లో అగ్నిప్రమాదం** 2లో

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, తిథి ॥షష్ఠి రా॥ 10.13, విశాఖ మ ॥3.21, వర్జ్యం రా॥7.47 -9.33, దుర్ముహూర్తం మ॥12.35-1.21, శుభ సమయం మ॥ 1.30-3.00, రాహుకాలం ఉ॥7.30-9.00, సూర్యోదయం ఉ॥ 6.23, సూర్యాస్తమయం సా॥ 6.02 గం॥

## ప్రజలే తగిన బుద్ధి చెబుతారు!

### - బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ



**దిల్లీ, మార్చి 8:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. టీఎంసీపై మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ము బెంగాల్‌కు వెళ్తే సత్కరించడానికి బదులు.. ఆమె పాల్గొనే కార్యక్రమానికి అక్కడి ప్రభుత్వం అనుమతివ్వ లేదన్నారు. ఇటువంటి చర్యలతో మమత ప్రభుత్వం రాష్ట్రపతిని మాత్రమే కాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని అన్నారు. ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి దేశంలోని అత్యున్నత స్థానానికి ఎదిగారని మోదీ పేర్కొన్నారు. మురికి రాజకీయాలు చేసే తృణమూల్‌కు బెంగాల్ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో జరగనున్న బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించేది భాజపానేనని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే తప్పుడు ఆరోపణలు చేస్తోందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల్లో విజయం కోసం భాజపా దేశంలోని అత్యున్నత పదవిని దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి స్థానాన్ని తాము గౌరవిస్తామన్నారు. ఆ కార్యక్రమంలో ద్రౌపదీ ముర్ము పాల్గొంటారనే విషయంపై ఎటువంటి ముందస్తు సమాచారం లేదన్నారు.

## భారత్, చైనా.. ప్రత్యర్థుల్లా చూసుకోకూడదు

-వాంగ్ యీ 2లో

## ఇరాన్ చమురు డిపోలపై తొలిసారి ఇజ్రాయెల్ దాడులు

2లో

# గ్లోబల్ బ్రాండ్‌గా స్వయం బ్రాండ్

-ఇప్పుడు అమ్మాయిల సంపాదనే ఎక్కువ -లక్ష దాటిన మహిళా పారిశ్రామిక వేత్తలు

-డ్వాక్రా, మెప్మాలో 1.1 కోట్ల మంది సభ్యులున్నారు -ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి

- మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, మార్చి 8:** స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చిన నేత ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ప్రత్యేక విశ్వవిద్యాలయం తెచ్చారని చెప్పారు. రాజధాని అమరావతిలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఇప్పుడు అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ సంపాదిస్తున్నారు. డ్వాక్రా, మెప్మా వల్ల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఇప్పటికే లక్ష దాటారు. తీసుకున్న రుణాలను సమయానికి బ్యాంకులకు చెల్లిస్తున్నారు. తెలుగు మహిళలు ఏ పని తలపెట్టినా.. సాధించే వరకు వదలరు. అప్పులు ఇప్పించే బాధ్యత నాది.. సద్వినియోగం చేసుకునే పని మీది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నాది. మీరు చేసిన ప్రతి వస్తువుకు మంచి ధర వచ్చేలా చూస్తాం. ప్రతి ఇంట్లో స్వయం బ్రాండ్ ఉత్పత్తులే వాడాలి. ఈ ఏడాది




మరో 5 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తాం. డ్వాక్రా, మెప్మాలో 1.1 కోట్ల మంది సభ్యులున్నారు. మీరు తయారు చేసే ఉత్పత్తులు దేశవ్యాప్తంగా విస్తరించాలి. మా ఇంట్లో కూడా ఇద్దరు మహిళలను పారిశ్రామిక వేత్తల్ని చేశాం. నా భార్య, కోడలు సమర్థంగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ మహిళా వ్యాపారవేత్త ఉండాలి. ఆడబిడ్డల రక్షణ విషయంలో మాత్రం రాజీ లేదు. దుర్మార్గులను అరికట్టాల్సిన బాధ్యత కూడా మీదే. మహిళల జోలికి వస్తే అదే వారికి చివరిరోజు అవుతుంది. ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో ఎవరికీ వ్యాధులు రాకుండా చూసుకునే బాధ్యత మీదే. సమాజంలో వచ్చిన మార్పుల వల్ల జనాభా తగ్గిపోతోంది. జనాభా తగ్గితే అనేక ప్రమాదాలు వస్తాయి. పెద్ద కుటుంబంతో మనకు రక్షణ, భద్రత, ఆనందం. ప్రభుత్వ పథకాలన్నీ పెద్ద కుటుంబాలకే అందేలా చూస్తాం. ఇప్పుడు 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. రాష్ట్ర ఆదాయం పెరగాలంటే ముందుగా అభివృద్ధి జరగాలి. అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో సుపరిపాలన ఉండాలి. మనకు డబ్బు సమస్య కాదు.. ఆలోచనా విధానమే ముఖ్యం. మీ పరిధిలో ఉన్న విషయాల్లో తప్పు చేయకుండా ముందుకెళ్లాలి. ఇంటా, బయటా చిన్న చిన్న సమస్యలు వచ్చాయని వెనక్కి తగ్గవద్దు. ఇప్పుడు ప్రతి పథకం మహిళల పేరుతోనే ఇస్తున్నాం. ఇల్లు, గ్రామం పరిశుభ్రంగా ఉండాలి. తగాదాలు రాకుండా చూడాలి. ఇప్పుడు ఇళ్లలో ఎవరూ మాట్లాడుకోవడం లేదు. అందుకే సమస్యలు. ఫోన్ ఎక్కువగా చూసినా మానసిక సమస్యలు వస్తాయి. స్మార్ట్ ఫోన్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఫోన్ ఎక్కువగా చూడకుండా భర్త, పిల్లలను మీరే కంట్రోల్ చేయాలి." అని చంద్రబాబు సూచించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ పరమావధి

### - మంత్రి గొట్టిపాటి రవి కుమార్




**అద్దంకి, మార్చి 8:** పేదల సంక్షేమమే పరమా వధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల భరోసా కల్పిస్తోందన్నారు. వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బాపట్ల జిల్లా అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

**మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్‌బీవీ స్వామి**

మరోవైపు ఒంగోలులో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి డీఎస్‌బీవీ స్వామి పాల్గొన్నారు. మహిళా సాధికారత, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు దేశంలోనే అత్యంత సురక్షిత నగరంగా విశాఖ నిలవడం గర్వకారణమన్నారు.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం

### -సీఎం చంద్రబాబు సమక్షంలో మెప్మా, సెర్ప్ కీలక ఒప్పందాలు



**అమరావతి, మార్చి 8:** సీఎం చంద్రబాబు సమక్షంలో వేర్వేరు సంస్థలతో పట్టణ ప్రాంతాల పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. సముద్రపు నాచుతో ఉత్పత్తుల తయారీకి 500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చేలా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం కుదిరింది.

**మరిన్ని ఒప్పందాలు**

-సీవీడ్ కల్చర్‌లో మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల తయారీ కోసం సీఎస్ఐఆర్‌తో ఒప్పందం

-వివిధ రకాల ఉత్పత్తుల తయారీ కోసం కేరళకు చెందిన అమృత వర్సిటీ పీఠంతో ఒప్పందం

-మహిళలకు నైపుణ్యాభివృద్ధి కల్పనపై ఎక్స్ఎల్ఆర్ఐ సంస్థతో ఒప్పందం

-పొదుపు చేసిన మొత్తాలతో వ్యాపారాలు చేసేందుకు ఐఎస్‌బీతో సెర్ప్ ఒప్పందం

-చేనేత, ఇతర ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఆప్కోతో ఒప్పందం డిజిటల్ కామర్స్, ఎఫ్‌పీవో ఉత్పత్తుల మార్కెటింగ్‌పై సాయం కోసం ఐఐఎం విశాఖతో ఒప్పందం చేసుకున్నారు.

## మహిళలు దృఢంగా ఉంటేనే సమాజంకు బలం

### - మంత్రి నారాయణ



**నెల్లూరు, మార్చి 8:** మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మహిళలకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మహిళలు దృఢంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలంగా ఉంటుందని చెప్పారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను సత్కరించిన మంత్రి, స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.1370 కోట్ల రుణాల చెక్కులు పంపిణీ చేశారు.

## నేపాల్‌లో నవతరం హవా..!

### -ముగ్గురు మాజీ ప్రధానుల్లో ఒక్కరే గెలుపు



**కాఠ్‌మండూ, మార్చి 8:** నేపాల్ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ సత్తా చాటుతోంది. ఈ పార్టీ అభ్యర్థులు కీలక నేతలను ఓడించారు. ముగ్గురు మాజీ ప్రధానులు పోటీ చేయగా.. ఇద్దరు ఓటమి పాలయ్యారు. ఆర్ఎస్పీ సునామీ మధ్య పుష్పకమల్ దహాల్ (ప్రచండ) ఒక్కరే విజయం సాధించారు. నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన కె.పి.శర్మ ఓలీని ఝాపా-5 నియోజకవర్గంలో ఆర్ఎస్పీకి చెందిన నవతరం నేత బాలేంద్ర షా 50 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడించిన విషయం తెలిసిందే. ప్రతి ఎన్నికల్లో కొత్త స్థానం నుంచి పోటీ చేసే ప్రచండ.. ఈసారి రుకుమ్ ఈస్ట్ నుంచి బరిలో దిగి గెలుపొందారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన 'సీపీఎన్- మావోయిస్ట్ సెంటర్'ను రద్దు చేసి.. అందులో ఆయా పార్టీలను విలీనం చేసి 'నేపాలీ కమ్యూనిస్ట్ పార్టీ'గా పేరు మార్చారు. మరో మాజీ ప్రధాని మాధవ్ నేపాల్.. రౌతాహట్-1 నియోజకవర్గంలో ఆర్ఎస్పీ అభ్యర్థి రాజేశ్‌కుమార్ చౌధరీ చేతిలో ఓటమి పాలయ్యారు. మరో మాజీ ప్రధాని, ప్రగతిశీల్ లోక్‌తాంత్రిక్ పార్టీ అధ్యక్షుడు బాబూరామ్ భట్టారాయ్ పోటీకి సిద్ధమైనప్పటికీ.. ఎన్నికలకు ముందు వైదొలిగారు. దేశ పార్లమెంటులోని ప్రజా ప్రతినిధుల సభలో మొత్తం 275 స్థానాలుండగా వాటిలో 165 స్థానాలకు ప్రత్యక్ష ప్రాతిపదికన ఓటింగు జరిగింది. ఆదివారం సాయంత్రం నాటికి 165 స్థానాలకు 156 చోట్ల ఫలితాలు వెల్లడయ్యాయి. ఎన్నికల సంఘం వివరాల ప్రకారం ఆర్ఎస్పీ ఇప్పటివరకు 120 స్థానాలను గెలుచుకుంది. మరో ఆరు స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. నేపాలీ కాంగ్రెస్ 17, కేపీ శర్మ నేతృత్వంలోని సీపీఎన్ (యూఎంఎల్) 7, ఎన్‌సీపీ 7, శ్రమ సంస్కృతి పార్టీ 3 స్థానాలు, రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ అభ్యర్థి, ఓ స్వతంత్ర అభ్యర్థి చెరో చోట గెలిచారు.

## స్వదేశానికి 52 వేల మంది భారతీయులు



**అమెరికా, మార్చి 8:** ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ దేశాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. దీంతో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న, యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది. పశ్చిమాసియాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. "గల్ఫ్ రీజియన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో ఈ నెల 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను మిగతా 2లో..

## జగన్‌ది లిక్కర్ మాఫియా: షర్మిల



**దేవరపల్లి/గోపాలపురం, మార్చి 8:** డిజిటల్ పేమెంట్ లేకుండా నగదు పద్ధతిలో లిక్కర్ విక్రయించి మాఫియాకు తెరలేపిన ఏకైక సర్కారు జగన్‌మోహన్ రెడ్డిదేనని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఆదివారం ఆమె పర్యటించారు. గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్ర మంలో మాట్లాడుతూ అంత విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ రాష్ట్రంలో విక్రయించారు కాబట్టే అప్పట్లో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ మొదలుపెట్టిన జలయజ్ఞాన్ని కూడా జగన్ పూర్తి చేయలేద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై సీరియస్

### - వివరణ ఇవ్వాలని కేంద్రం ఆదేశం



**దిల్లీ, మార్చి 8:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ప్రొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ లేఖ రాశారు. అందులో కేంద్రం కొన్ని అంశాలను ప్రస్తావించింది. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎందుకు హాజరు కాలేదు? రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్ రూమ్‌లో నీళ్లు లేవు. రాష్ట్రపతి కాన్వాయ్ వెళ్లే దారి చెత్తతో నిండిపోయింది. డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేట్, సిలిగుడి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ.. వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయండి. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం సమయం ఇచ్చింది. అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్రపతి ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ వెళ్లారు. అయితే ఆ సదస్సుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో.. చివరి నిమిషంలో మరో చోటికి మార్చారు. దీంతో కొద్దిమంది ప్రతినిధులు మాత్రమే అక్కడికి వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్రపతిని స్వాగతించేందుకు సీఎం, మంత్రులు రావాల్సి ఉండగా రాలేదు. దీనిపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులు దాటిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.



## కువైట్‌పై ఇరాన్ దాడులు

### -అగ్నికీలల్లో భారీ టవర్

**కువైట్, మార్చి 8:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై భీకరంగా విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడులు కొనసాగిస్తోంది. శనివారం రాత్రి ఇరాన్ మరోసారి తమపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు కువైట్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ దాడుల్లో పలువురు ప్రజలు తీవ్రంగా గాయపడగా.. అనేక భవనాలు దెబ్బతిన్నాయని తెలిపింది. డ్రోన్ల శకలాలు పడడంతో నగరంలోని సోషల్ సెక్యూరిటీ టవర్‌కు మంటలు అంటుకున్నట్లు వెల్లడించింది. దానిలో అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని.. మంటలు ఆర్పడానికి అగ్నిమాపక దళాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని అధికారులు మిగతా 2లో..

దృఢ సంకల్పం, పవిత్ర ఆశయం తప్పక సత్ఫలితాలను ఇస్తాయి. వీటిని ఆయుధాలుగా గ్రహించిన వారు అన్ని విఘ్నాలను ప్రతిఘటించి నిలువగలుగుతారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# మహిళలకు వందనాలు!

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వంద శాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధ రంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే.. ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హోమిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి, భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# జిల్లా కేంద్రంలో "మెగా కార్డన్ డే"



**అనంతపురం, మార్చి 8 (నేటి మనదేశమ్ (ప్రతినిధి):** క్రమంగా విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 15 మద్యం బాటిళు గౌరవ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు ఈగల్ చీఫ్, ఐజీపీ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆద్వర్యంలో ఆదివారం స్థానిక లిషికారి కాలనీ, బుడ్డప్ప నగర్‌లిలలో కార్డెన్, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ మెగా ఆపరేషన్ లో లిజిల్లా ఎస్పీ గారితోలి పాటు ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన ఈ హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ కాలనీలలో పార్క్ చేసిన వాహనాలపై తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, తదితర వాహనాల రికార్డులు, పత్రాలు పరిశీలించి పత్రాలు సరిగా లేని 24 టూవీలర్లు, 2 ఆటోలను ఎస్పీ ఆదేశాలతో సీజ్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు.పాత కేసుల్లో ఉన్న నేరస్తుల కదలికలపై సమాచారం సేకరించారు. అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఓ ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన అక్రమ మద్యం బాటిళ్లు 15 స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ గారులి స్థానికులతో సమావేశమై మాట్లాడారు... జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, దొంగతనాలు, రౌడీ కార్యకలాపాలు మరియు ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పాత పంథా కొనసాగించాలనుకుంటే షీట్లు ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా కొనసాగించి చట్టపరంగా గట్టి చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ముఖ్యంగా యువత మేల్కోవాలి. ఒకసారి పెడదోవను ఎంచుకుంటే ఆ కుటుంబాలు ఎలా నాశనమౌతాయో గుర్తించాలి. మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్య, ఉద్యోగం, కుటుంబ అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులపై ప్రభావితం చేస్తుందని వివరించారు. యువత మాదకద్రవ్యాలను వదిలి సానుకూల మార్గంలో జీవించాలి. ఇది వ్యక్తిగత భవిష్యత్తు, కుటుంబం మరియు సమాజం కోసం అవసరం. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం. గంజాయిని అరికట్టడం మనకెందుకులే అనే భావనను విడనాడాలి. సమాజంలో పరివర్తన, బాధ్యతాయుతమైన జీవనశైలిని ప్రేరేపించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి. అదేవిధంగా... ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి " లిఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సి.ఐలు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్, వెంకటేష్ నాయక్, జయపాల్ రెడ్డి, ఈగల్ ఆర్ఎస్ఐ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తిపీఠంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రామచంద్రపురం, మార్చి 8 (నేటి మనదేశమ్ (ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశక్తిపీఠం స్త్రీ శక్తి చైతన్యంతో పునీతమైంది. సృష్టికి మూలమైన స్త్రీ శక్తిని గౌరవిస్తూ, లోకకల్యాణార్థం పీఠంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జగద్గురువులు పరమపూజ్యశ్రీ మహాస్వామి వారి దివ్యాశీస్సులతో, పూజ్యశ్రీ మాతాజీ వారి మంగళాశాసనాలతో, అత్యంత పవిత్రమైన "శ్రీ లలితా పరమేశ్వరి అష్టకారికా హోమం" శాస్త్రోక్తంగా జరిగింది.మాతృమూర్తుల సంకల్ప బలంతో సమాజం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పూజ్యశ్రీ మాతాజీ వారి సంకల్పించిన ఈ హోమంలో పాల్గొనే అవకాశాన్ని మహిళలందరికీ ఉచితంగా కల్పించడం జరిగింది. హోమం అనంతరం అత్యంత శక్తివంతమైన శ్రీ చక్ర మేరు పూజ, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. లలితా సహస్రనామ పారాయణతో పీఠమంతా ఆధ్యాత్మిక తరంగాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సుమారు 200 మంది మహిళలకు పూజ్యశ్రీ మాతాజీ వారు తమ స్వహస్తాలతో వస్త్రము, పసుపు కుంకుమలు, అత్యంత పవిత్రమైన శ్రీయంత్రమును ప్రసాదంగా అందజేసి దీవించారు. భక్తులందరికీ పీఠం తరపున భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ జరిగింది.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన బ్రాహ్మణ కాక పాఠశాల విద్యార్థులు




**కావలి, మార్చి 8 (నేటి మనదేశమ్ (ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ వారు ఆదివారం నిర్వహించిన 5వ తరగతి ప్రతిభా పరీక్షనందు జలదంకి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న మోడల్ ప్రైమరీస్కూల్, బ్రాహ్మణకాక ఎస్సీ పాఠశాల విద్యార్థులు. మండల స్థాయిలో దాదాపు 140 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన బుట్టి నవ్య శ్రీ, రూ.5 వేల బహుమతిని, ద్వితీయ స్థానం దేవరపల్లి జై మాలిక్ రూ.4 వేల బహుమతిని తృతీయ స్థానం కైవసం చేసుకున్న పల్లెపాటి జాస్లీన్ రూ.3 వేల బహుమతిని కైవసం చేసుకొని మోడల్ ప్రైమరీ స్కూల్ ఘనతని జిల్లా స్థాయిలో విద్యార్థులు చాటారు. ఈ బహుమతులను ఉపాధ్యాయ సంఘ సభ్యులు అందించారు. ఈ పరీక్షకు సహకరించిన తల్లిదండ్రులక ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు బ్రాహ్మణ కాక మోడల్ ప్రైమరీ స్కూల్,ప్రధానోపాధ్యాయురాలు కె. సామ్రాజ్యంఅభినందనలు తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

# స్వదేశానికి 52 వేల మంది భారతీయులు

సంప్రదించాలి" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీ చేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీ చేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. అదే విధంగా విదేశాంగ శాఖ కార్యాలయంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# కువైట్‌పై ఇరాన్ దాడులు

పేర్కొన్నారు. దాడులు కొనసాగుతున్నందున సురక్షితమైన ప్రదేశాల్లో తలదాచుకోవాలని కువైట్ సైన్యం ప్రజలకు సూచించింది. మరోవైపు ఆ దేశ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఇంధన ట్యాంకులు, పలు ప్రభుత్వ భవనాలకు అంటుకున్న మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అగ్నిమాపక దళం పేర్కొంది. సౌదీ అరేబియా, ఖతార్‌లలోనూ దాడులు కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్నందుకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పినప్పటికీ.. టెహ్రాన్ ఆయా దేశాలపై దాడులు కొనసాగిస్తుండడం గమనార్హం. మరో వైపు ఇరాన్‌కు మద్దతిస్తున్న హెజ్‌బొల్లా నేతలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. బీరుట్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యం చేసుకుంటున్నందువల్ల ఆ ప్రాంతాన్ని వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని ఆదేశాలిచ్చారు.

# కల్తీపాల ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

**కంబాలచెరువు, మార్చి 8:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీపాల ఘటనకు సంబంధించి ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో వృద్ధురాలు మృతిచెందారు. నగరంలోని లాలాచెరువు ప్రాంతానికి చెందిన ఎస్.రామలక్ష్మి(73) గత నెల 16న కల్తీపాలు తాగడంతో అస్వస్థతకు గురై అదే రోజు సాయంత్రం ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. కిడ్నీలు దెబ్బతినడంతో వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ చేసినా.. ఫలితం లేకపోయింది. ఈ ఘటనలో ఈ నెల 7 వరకు 11 మంది మృతిచెందగా రామలక్ష్మి మృతితో ఆ సంఖ్య 12కి చేరింది.

# అనకాపల్లి జిల్లాలో భారీ చోరీ

**చోడవరం, మార్చి 8:** అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గోవాడలో భారీ చోరీ జరిగింది. బీఎన్ రోడ్డు పక్కనే ఉన్న సుజాత అనే మహిళ ఇంట్లో 65 తులాల బంగారం, కొంత నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. నగదుతో కలిపి చోరీకి గురైన సొత్తు విలువ రూ.1.5 కోట్లు ఉంటుందని అంచనా. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టింది.

# రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో స్టోర్స్‌లో అగ్నిప్రమాదం



**బొమ్మూరు, మార్చి 8:** రాజమహేంద్రవరం బొమ్మూరు ట్రాన్స్‌కో స్టోర్స్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇప్పటికే వినియోగించి తీసుకొచ్చిన స్క్రాప్ మీటర్లు ఉంచిన చోట ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలికి చేరుకున్న 6 అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేస్తున్నాయి. రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో ఎస్ఈ తిలక్ ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొత్తానికి ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా అవుతుంది.

# జేడీ(యూ)లో చేరిన నీతీశ్ కుమారుడు నిశాంత్

**పట్నా, మార్చి 8:** బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ ఆదివారం అధికారికంగా జేడీ(యూ)లో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిశాంత్ పార్టీలో చేరారు. ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్.. నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. అయితే కార్యక్రమానికి నీతీశ్ కుమార్ హాజరు కాకపోవడం గమనార్హం. పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ మాట్లాడుతూ.. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బిహార్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని.. దానిని స్వాగతిస్తున్నానని తెలిపారు. నీతీశ్ ఎగువసభకు వెళ్తుండడంతో బిహార్ ముఖ్యమంత్రి స్థానం భాజపాకు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నిశాంత్ కుమార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# మీకు రూ.30 లక్షల లాటరీ తగిలింది

## - ఎక్కడున్నా.. వచ్చి తీసుకెళ్లండహో!

**పంజాబ్, మార్చి 8:** పంజాబ్‌లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రూ.50తో లాటరీ టికెటు కొన్న ఓ వ్యక్తికి రూ.30 లక్షల బహుమతి తగిలింది. విజేత ఆచూకీ మాత్రం తెలియడం లేదు. దీంతో నిర్వాహకులు అతడి జాడ కోసం మైకులు, డప్పులతో గల్లీల్లో చాటింపు వేయిస్తున్నారు. ఆచూకీ తెలిస్తే.. స్వాగతం పలికేందుకు ఆ ప్రాంగణాన్ని బెలూన్లతో అలంకరించారు. రాష్ట్రంలో నెలవారీ లాటరీ నిర్వహించే ఓ సంస్థ.. ఫిబ్రవరి 26న విజేతలను ప్రకటించింది. ఇందులో బర్నాలా రైల్వేస్టేషను సమీపంలోని ఓ ఏజెంటు దగ్గర కొన్న టికెటుకు లాటరీ తగిలింది. టికెటుపై విజేత ఫోన్ నంబరు, పేరు లేకపోవడం ఇబ్బందిగా మారింది. విజేతను ప్రకటించిన తర్వాత నెల రోజుల్లోపు ప్రైజ్ మనీ తీసుకోకపోతే అది ప్రభుత్వ ఖజానాకు వెళ్తుందని నిర్వాహకులు తెలిపారు.

# భారత్, చైనా.. ప్రత్యర్థుల్లా చూసుకోకూడదు: వాంగ్ యీ



**భారత్, మార్చి 8:** చైనాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉండాలని చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఒకరికొకరు ముప్పు అని భావించకుండా.. అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలన్నారు. వార్షిక మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు మాట్లాడారు. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపర్చుకునే విషయానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండాలని చెప్పారు. "2024లో కజాన్ వేదికగా మోదీ, జిన్‌పింగ్‌ల సమావేశం అనంతరం ఇరుదేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. గతేడాది తియాంజిన్‌లో ఇరునేతలు మరోసారి భేటీ అయిన తర్వాత మరింత మెరుగుదల కనిపించింది. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయి" అని వాంగ్ యీ అన్నారు. భారత్, చైనాలు సత్సంబంధాలు, స్నేహాన్ని కాపాడుకోవాలని, సరిహద్దు ప్రాంతా ల్లో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. "పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా.. భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలు కలిగి ఉన్నాయి. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయి. విభజనవాదం, ఘర్షణలు.. అభివృద్ధిని దెబ్బతీస్తాయి" అని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు సైన్యాల మధ్య జరిగిన ఘర్షణతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే. అయితే, పలు దఫాలుగా చర్చలు జరిపిన భారత్, చైనాలు.. పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు తీసుకున్నాయి.

# ఇరాన్ చమురు డిపోలపై తొలిసారి ఇజ్రాయెల్ దాడులు



**ఇరాన్, మార్చి 8:** ఇరాన్‌కు ఆర్థిక జీవనాడి లాంటి చమురు డిపోలపై ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ తొలిసారి వైమానిక దాడులు జరిపింది. దీంతో భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. ఇరాన్ ఇక్కడి నుంచే చమురును సైన్యం సహా పలు శాఖలకు తరలిస్తుంటుందని ఐడీఎఫ్ వెల్లడించింది. ఆ దేశ సైనిక మౌలిక వసతులను దెబ్బతీయడంలో మరో అడుగు వేశామని పేర్కొంది. అంతకు ముందు దక్షిణ టెహ్రాన్‌లోని చమురు డిపోలు, రిఫైనరీ కాంప్లెక్స్‌పై దాడి జరిగినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. మొత్తం మూడు డిపోల్లో మంటలు వ్యాపించినట్లు చమురు మంత్రిత్వ శాఖను ఉటంకిస్తూ ఇరానియన్ లేబర్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.

**మినాబ్‌లో దాడి ఇరాన్ పనే: ట్రంప్**

మినాబ్‌లో బాలికల పాఠశాలపై ఇరానే దాడి చేసి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభిప్రాయపడ్డారు. వారి ఆయుధాలకు కచ్చితత్వం, గురి సరిగా లేదన్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ దాడిలో 150 మందికిపైగా మరణించిన విషయం తెలిసిందే.

**కువైట్ ఎయిర్‌పోర్టు ఇంధన డిపోపై దాడి**

కువైట్‌లోని కీలక భవనాలపై నేడు కూడా దాడులు జరిగాయి. ఆ దేశ సోషల్ సెక్యూరిటీ భవనంపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద రెండు చమురు డిపోలపై దాడులు జరిగాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.


VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ నెం. 203 & 204, 2వ అంతస్తు, "A" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబయి – 400015,మహారాష్ట్ర.
సీఐఎన్ నెం.: U65922MH2005PLC272501

**ఆస్తి స్వాధీన నోటీసు**

ఈ క్రింద సంతకం చేసిన నేను వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి గా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 ప్రకారం, అలాగే సెక్షన్ 13(12) తో పాటు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 క్రింద నాకు కల్పించిన అధికారాలను వినియోగిస్తూ, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు సంబంధించి, ఆయా నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని, ఆ నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.రుణగ్రహీతలు పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, పై చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత నియమావళిలోని రూల్ 8 ప్రకారం నాకు కల్పించిన అధికారాలను వినియోగిస్తూ, క్రింద వివరించిన ఆస్తిని, క్రింద పేర్కొన్న తేదీన స్వాధీనం చేసుకోవడమైనది. కావున, ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు, అలాగే సాధారణ, పజలు ఎవరూ కూడా ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదని హెచ్చరించబడుచున్నది. ఈ ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు,కింద పేర్కొన్న మొత్తం, దానిపై వడ్డీ, ఖర్చులు తదితరాలతో కలిసి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ శాఖకు ఉన్న బాధ్యతకు లోబడి ఉంటాయని తెలియజేయడమైనది.

| క్రమ సంఖ్య | రుణగ్రహీత పేరు, సహ రుణగ్రహీత పేరు రుణ ఖాతా సంఖ్య | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | ఆస్తి వివరణ | స్వాధీనం తీసుకున్న తేదీ మరియు విధానము |
|---|---|---|---|---|
| 1 | బల్లారి సురేష్ (ఋణగ్రహీత), బి. పుష్పలత (సహ-ఋణగ్రహీత), బి. రత్నమ్మ (సహ-ఋణగ్రహీత), బి. శ్రీనివాసులు (సహ-ఋణగ్రహీత) LP0000000180857 | 04/నవంబర్/2025 రూ. 25,75,437/- 03/నవంబర్/2025 నాటికి | తిరుపతి జిల్లా, తిరుపతి ఉప జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నం.29 తిరుపతి గ్రామం, సర్వే నెం. 43/2A, తిరుపతి మునిసిపల్ వార్డు నెం. 19, రేనిగుంట రోడ్, కాకతీయ నగర్ నివాస ప్రాంతం. ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సీసీ భవనం, డోర్ నెం. 19-3-12/E10. పరిమాణాలు: తూర్పు-పడమర: 26 అడుగులు లేదా 7.930 మీటర్లు ఉత్తరం-దక్షిణం: 24 అడుగులు లేదా 7.320 మీటర్లు మొత్తం స్థల విస్తీర్ణం: 624 చ.అడుగులు లేదా 69.33 చ.గజాలు ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సీసీ భవనం: 624 చ.అడుగులు హద్దులు ఉత్తరం – లేన్ రోడ్ , దక్షిణం – ఎం.సంజీవి గారి ఇల్లు తూర్పు – వల్లమ్మ గారి ఇల్లు , పడమర – కృష్ణయ్య గారి ఇల్లు | లాంఛన ప్రాయి స్వాధీనం తీసుకున్న తేదీ: 06 / 03 / 2026 |

తేదీ : 08.03.2026
స్థలం : తిరుపతి

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

## మహిళలకు సామాజిక భద్రత అవసరం



**శ్రీకాళహస్తి రూరల్, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళలకు సామాజిక భద్రత అవసరమని ఐద్వా జిల్లా నేత హేమలత అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఆదివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ ప్రభుత్వ పాలనలో అణగారిన వర్గాల మహిళలకు సామాజిక భద్రత లేకుండా పోతోందని హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణ చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్ట సభల్లో పురుషులతో సమానంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఐద్వా మహిళలు రాధమ్మ, కమలమ్మ, సీఐటీయూ నేతలు పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి రూరల్, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, శాసనసభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు అత్యంత ఉత్సాహంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం బొజ్జల బృందమ్మ తెలుగు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ రాజకీయాల్లో కొనసాగుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే తన కుమారుడు, శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కూడా తమ అడుగుజాడల్లో నడుస్తూ మహిళలకు ఆత్మగౌరవం కల్పించే విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాలు ఎక్కువగా శ్రీకాళహస్తి ప్రాంత మహిళలకు అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.

## ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలి: ఎమ్మెల్యే




**గూడూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలి అని శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనజా కృష్ణ కల్యాణ మండపం నందు మహిళలతో సమావేశమై నియోజకవర్గం పరిధిలో ఉన్న 3266 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా అందిస్తున్న రూ.304 కోట్ల 53 లక్షల 50 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళల జీవనోపాధి, స్వేచ అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ప్రతి మహిళా పారిశ్రామిక వేత్త కావాలన్న ఆకాంక్ష 2025-26లో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దుతుంది. 2026-27కి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మహిళలకు రూ.38 వేల కోట్ల ఆర్థిక రుణసాయం అందిస్తుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సుమారు మూడు గంటలసేపు సమయం మహిళలతో గడిపారు. అనంతరం ఆయనే స్వయంగా మహిళలం దరికీ భోజనం అందించారు. కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట: ఎమ్మెల్యే



**సత్యవేడు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలుగు ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం లోని డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రూ.397 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మహిళా ఉద్యోగులు, అధికారులు,సిబ్బంది లతో పాటు డ్వాక్రా అక్కాచెల్లెమ్మలను ఘనంగా సత్కరించారు. మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో రుణాలను అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో డ్వాక్రా మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా పారిశుధ్య కార్మికులకు సన్మానం



**పుత్తూరు, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మున్సిపాలిటీలో కమిషనర్ డి.వి.నాగేశ్వర రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులను గౌరవించే సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని వాకర్ అసోసియేషన్ గుణశేఖర్, మాధవయ్య నాయుడు, నరసింహులు వారి తదితరుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొని జయప్రదం చేశారు. ఎంపీడీఓ శ్రీదేవి, వారి సిబ్బంది కూడా హాజరై మహిళ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ప్రతిరోజూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషిని గుర్తించి వారికి శాలువాలు, సత్కారించి అల్పాహారం అందచేశారు. అధికారులు మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం మహిళ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికుల పట్ల గౌరవం, కృతజ్ఞతను తెలియజేసే మంచి సందేశం సమాజానికి చేరింది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**రేణిగుంట, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సి.ఆర్.ఎస్ సబ్ డివిజనల్ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ శ్రీమతి కె.హిమజా బాయి, చీఫ్ ఫార్మసిస్ట్ శ్రీమతి ఏ.స్వర్ణలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు, మహిళా పెన్షనర్లు వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు మహిళల పాత్ర, వారి సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, మహిళా పెన్షనర్లు కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అతిథులకు, మహిళా పెన్షనర్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట గ్రామ సర్పంచ్ ఆర్.నగేష్, ఆఫీస్ బేరర్లు వి.రామమూర్తి, ఎం.అప్పారెడ్డి, వి.షణ్ముగం, జి.రాజేంద్ర ప్రసాద్, ఆర్.రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎస్. జ్ఞానశేఖర్, సి.జయశీలన్, బి.రాజేంద్రన్, పి.వెంకటేశ్వర్లు, అబ్దుల్ సలీం, తిమ్మారెడ్డి, షరీఫ్, శ్రీమతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..!

**నియోజకవర్గ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేపులివర్తి నాని..**

**చంద్రగిరిలో 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', 'ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి' పథకాల ప్రారంభం...**




**చంద్రగిరి, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలోని నియోజకవర్గ స్థాయి ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దంపతులకు క్లస్టర్, బూత్ ఇన్చార్జీలు, మహిళలు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పులివర్తి సుధా రెడ్డి, మహిళలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలన్న పిలుపుతో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి పట్టణ సమీపం ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో నూతన పథకాలను అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి నానిమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ పథకాలను ప్రారంభించడం మహిళా సాధికారతకు నిదర్శనమని తెలిపారు. భారతదేశం లోనే మొట్టమొదటిసారిగా తండ్రి ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా కుటుంబాల్లో ఆర్థిక సహాయం అందించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. మహిళల విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహిళలు స్వయంశక్తితో, స్వతంత్రంగా ఎదగాలని, వారికి అన్ని రంగాల్లోనూ కూటమి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి ప్రోత్సాహం అందిస్తామని పులివర్తి సుధా రెడ్డి స్పష్టం చేశారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బిడ్డలను, భర్తను, కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ మహిళలు చేసే త్యాగం వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు మహిళా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




**గూడూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన వీరమహిళ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో వీరమహిళ విభాగం ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు, గూడూరు నియోజవర్గ పి.ఓ.సి. కె మోహన్ ముఖ్యఅతిధులుగా పాల్గొని వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర రావు మాట్లాడుతూ మహిళలు తాము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ దేశం, సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గూడూరుకు చెందిన దర్శి మౌనిక కష్టపడి చదివి గ్రూప్ 2 ద్వారా డిప్యూటీ తహసిల్దార్‌గా ఉద్యోగం పొందారని, షేక్ మస్తాన్ బి ఉపాధ్యాయురాలుగా, అలాగే వై.మీనా నర్సుగా గూడూరు ఏరియా హాస్పిటల్లో, ఎష్ట్ర.వెంకట రమణమ్మ మున్సిపాలిటీలో, రమాదేవి న్యాయవాదిగా రాణిస్తున్నారన్నారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు విశిష్ట సేవలు అందిస్తున్న వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త సృజన, శివాలయం ధర్మకర్త జయలక్ష్మి, ఆయేషా, పట్టణ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా

## ఆరోగ్యం ఉంటే ఆనందంగా జీవించగలం: డిఎస్పి




**శ్రీకాళహస్తి రూరల్, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళా దినోత్సవం, రంజన్ మాసం సందర్భంగా పట్టంలోని పానగల్‌లో జుమ్లేషా పీర్ దర్గా ఆవరణలో తిరుపతి డిఎన్ఆర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పి నరసింహమూర్తి, కార్యక్రమం స్పాన్సర్ వి నాగేశ్వరరావు, డిఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్ జెనీఫర్ జనరల్ మెడిసిన్, హాస్పిటల్ పిఆర్వోలు శివశంకర్, సాయి మోహన్ రెడ్డి, యుగంధర్ బాబు, సిస్టర్లు స్వప్న, జయశ్రీ, మౌనిక, ఫార్మసిస్ట్ వెంకటేష్, దర్గా నిర్వాహకులు సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్, జమ్రుద్దీన్, మహమ్మద్ అన్సర్.. మొదలైన వారు పాల్గొన్నారు. డిఎస్పి మాట్లాడుతూ.. ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మనిషి జీవితంలో ధనం, ఆస్తులు ఎంత ఉన్నా ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి. సమయానికి ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చు. అలాగే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు అని అన్నారు. మెడికల్ క్యాంపులో అధికంగా మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయంలో ఘనంగా మహా కుంభాభిషేకం



**తొట్టంబేడు, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలం లోని పొయ్య గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాలయం మహా కుంభాభిషేకాన్ని శాస్త్రోక్తంగా ఆదివారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో ఆలయ అర్చకులు శ్రీనివాసులు, మధుసూదన్ శర్మ సారథ్యంలో పొయ్య గ్రామ పెద్దల ఆధ్వర్యంలో హోమపూజలు నిర్వహించి వేదోక్తంగా పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం కలశ ఉద్వాసన నిర్వహించి ప్రధాన కలశాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి, ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీ సీతారాముల చిత్రపటాలకు విశేష అభిషేక పూజలు సంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వేదోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో 'జై శ్రీరామ్' అంటూ పరవశించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ఎస్‌సీవీ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమానికి వైసీపీ నాయకులు పవిత్ర రెడ్డి కూడా హాజరై పూజలు నిర్వహించారు.

## బృహత్తర అభివృద్ధి ఆవశ్యం

**- నూతన ఈవో దృష్టి పెట్టాల్సిన అంశాలివే**




**(శ్రీకాళహస్తి, మార్చి 8 (నేటి మనదేశమ్ (ప్రతినిధి):** వారాంతం ప్రధాన రోజుల్లో వాయు లింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహాశివరాత్రి పర్వదినాన స్వామి అమ్మవార్ల దర్శనాలకు తరలివచ్చిన భక్తుల సంఖ్య 1.29 లక్షలు. ఫిబ్రవరి నెలలో దర్శనాలు చేసుకున్న వారు 7.89 లక్షలకు పై మాటే. ఇలా ఏటా ముక్కంటి శుని దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న అందుకు తగ్గ వసతుల కల్పన జరగడం లేదు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయి. మళ్లీ వచ్చే ఏడాది వరకు ప్రధానమైన ఉత్సవాలు లేవు. మరి దీనికి తోడు నూతన ఈవోగా బికే వెంకటేశులు బాధ్యతలు తీసుకున్నారు. ఉత్సాహవంతులైన ఎమ్మెల్యే ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సభ్యులున్నారు. వీరు వసతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

**అన్నింటికి బృహత్తరమే అడ్డంకి..**


శ్రీకాళహస్తీశ్వరాలయం పరంగా ఎలాంటి అభివృద్ధి చేపట్టాలన్నా ఇక్కడి అధికారులు చూపించే ప్రధాన సమస్య బృహత్తర ప్రణాళిక అమలు దాదాపు ఈ ప్రక్రియ ప్రారంభించి దశాబ్దం పూర్తయింది. ఇప్పటివరకు సాధించింది కేవలం భూసేకరణ మాత్రమే ఇంకనూ సన్నిధిలో భవనం తొలగింపు ప్రక్రియ కాగితాలకే పరిమితమైంది ఇలా ఏళ్ళు గడిచిపోతున్నాయి. తప్ప.. శాశ్వత అభివృద్ధిపై దృష్టి సారించడం లేదు. ఇదే అదునుగా ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇష్టానుసారం కట్టడం మళ్లీ కూల్చేయడం రివాజుగా మారింది. తద్వారా నిధులు వృథా తప్ప భక్తులు పరంగా ఒనగూరిన ప్రయోజనం శూన్యమనే చెప్పాలి. బృహత్తర ప్రణాళిక అభివృద్ధి పనుల పైన ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సి ఉంది.

## సమాచారం లేక.. భక్తుల రాక!



**(శ్రీకాళహస్తి, మార్చి 8 (నేటి మనదేశమ్ (ప్రతినిధి):** ముక్కంటి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తయి దాదాపు పది రోజులు గడుస్తోంది. అయితే ధ్వజారోహణం సందర్భంగా భక్తులు భక్తితో సమర్పించిన కొడి చీరల పంపిణీ విషయమై సమాచారం లేకపోవడంతో భక్తులు రావడం లేదు. అంతేకాకుండా వీటిని ఎక్కడ తీసుకోవాలన్న సమాచారం లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులకు అవగాహన కోసం త్రినేత్ర అతిథి గృహం వద్ద సూచికలు ఏర్పాటు చేస్తే మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఆదిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

## ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలి




**గూడూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలి అని శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనజా కృష్ణ కల్యాణ మండపం నందు మహిళలతో సమావేశమై నియోజకవర్గం పరిధిలో ఉన్న 3266 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా అందిస్తున్న రూ.304 కోట్ల 53 లక్షల 50 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళల జీవనోపాధి, స్వేచ అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ప్రతి మహిళా పారిశ్రామిక వేత్త కావాలన్న ఆకాంక్ష 2025-26లో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దుతుంది. 2026-27కి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మహిళలకు రూ.38 వేల కోట్ల ఆర్థిక రుణసాయం అందిస్తుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సుమారు మూడు గంటలసేపు సమయం మహిళలతో గడిపారు. అనంతరం ఆయనే స్వయంగా మహిళలందరికీ భోజనం అందించారు. కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనసేన పార్టీలో చేరిన గుర్రం రఘురామ్ చౌదరి

**తవణంపల్లి,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలం లోని జి.గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సిద్ధార్థ్ ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ అధినేత గుర్రం రఘురామ్ చౌదరి తన సహచరులతో జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి సమక్షంలో హైదరాబాద్ నగరంలోని ఆయన కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీ కొణిదెల నాగబాబు, శ్రీ రామ్ తాళ్ళూరి రఘురాం చౌదరి కి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. తదనంతరం నాగబాబు ,రామ్ తాళ్ళూరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాల గురించి వివరంగా చర్చించారు. జనసేన కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు అందరితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం శ్రీ గుర్రం రఘురాం చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, జనసేన పార్టీ విధి విధానాలకు కట్టుబడి నిరంతరం ఎలాంటి శక్తివంచన లేకుండా, సమష్టిగా కృషి చేస్తామని, పూతలపట్టు నియోజకవర్గం, చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో తన శక్తి మేర జనసేన పార్టీ బలోపేతం కొరకు, నిరవధిక కార్యక్రమాల ద్వారా, జనసేన నాయకులు, జనసైనికులు, జనసేన కార్యకర్తల అందరితో కలిసి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ స్టేట్ ఐటీ కోఆర్డినేటర్ ఉయ్యాల శ్రీనివాస్, చిత్తూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శి ఏపీ శివయ్య, చిరంజీవి యువత అధ్యక్షులు పూల ప్రభాకర్, చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో, యాదమరి మండల అధ్యక్షులు కుమార్, తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఏఎస్ ఉదయ్ కుమార్, బంగారుపాల్యం మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆవుల శాంతి మూర్తి, కిరణ్, ప్రభాకర్, పూల హేమంత్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా మామిడి గుజ్జు పరిశ్రమ ద్వారా పూతలపట్టు నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా, వివిధ ప్రాంతాలలో రైతులకి అందుబాటులో ఉంటూ కీలకంగా వ్యవహరించిన రఘురాం చౌదరి ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం హర్షణీయమని స్థానిక ప్రజలు, నాయకులు, రైతులు, వారి శ్రేయోభిలాషులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచి వ్యక్తిత్వం కలిగిన రఘురాం చౌదరి లాంటి నాయకులు సమాజానికి అవసరమని తెలిపారు.

# ప్రభుత్వానికి బ్రాహ్మణ సంఘం కృతజ్ఞతలు

**పుత్తూరు, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి పట్టణంలోని ప్రముఖ ఆలయాలకు ఆలయ సభ్యులను నియమిస్తూ చేపట్టిన తరుణంలో భాగంగా కొత్త వీధిలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం ఆలయ సభ్యులను నియమిస్తూ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని నిర్వహణ జరిగింది .ఇందులో భాగంగా ప్రతి బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తానని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు కళ్యాణ వెంకటేశ్వర స్వామి బోర్డు మెంబర్‌గా నియమితులైన పాటిబండ మురళీ శర్మని మన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేగం హరిప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రెడ్డి ప్రకాష్, గంగాధర్ రావు, బాలాజీ రావు, బాలాజీ శర్మ, ముకుందాపురం మహేష్, నాగార్జున తదితరులు పాల్గొని సత్కరించారు. కార్యక్రమానికి బ్రాహ్మణ బంధం మిత్రులందరూ పాల్గొన్నారు.

# మహిళల పథకాలపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ - మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

**అనంతపురం, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న నందమూరి తారక రామారావు(ఎన్టీయార్) ఆడిటోరియంలో ఆదివారం జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జెఎన్టీయూ విసి హెచ్.సుదర్శన రావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ముందుగా మహిళామణులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో డిఆర్డీఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖలు మహిళలకు జీవనోపాదులు పెంపొందించుకునేందుకు అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నారని, వాటిపై విస్తృత అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. పీఎంఈజిపి మరియు పీఎంఎఫ్ఎంఈ వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి చాలా మందికి అవగాహన తక్కువగా ఉందని, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆయా శాఖల అధికారులు మీ వార్డులో, గ్రామాల్లో ఈ పథకాలపై అవగాహన పెంచాలన్నారు. మహిళలు స్వయంగా సంపాదించుకోగలిగితే, వారి జీవితాలను మెరుగ్గా తీర్చిదిద్దుకోగలరన్నారు. మన జిల్లాలో సుమారు 4,250 మంది దాకా చిన్న వయసులో పెళ్లి చేసుకుని టీనేజ్ ప్రెగ్నెన్సీ కలిగిన వారు ఉండడం ఒక దురదృష్టకర అంశం అని పేర్కొన్నారు. మనం అందరం అన్ని ఫోరమ్ లలో ఈ అంశాలపై చర్చించి అవగాహన కల్పించి మన జిల్లాలో బాల్య వివాహాల నివారణకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుదేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు గౌరవం ఇచ్చిందని, మన దేశంలో మహిళలను గుర్తించే గొప్ప సంప్రదాయం ఉందన్నారు. రాష్ట్రపతి మహిళా కావడం, మన రాష్ట్ర హోం మంత్రి మహిళా కావడం మహిళలకు ఇస్తున్న గౌరవానికి నిదర్శనమన్నారు. మహిళ ఎదిగితే విజయం, మహిళ పక్కనుంటే జీవితం, మహిళ ముందుంటే ఉద్యమం, తల్లిని పూజిద్దాం, భార్యను ప్రేమిద్దాం, స్త్రీని గౌరవిద్దాం" అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహమూర్తి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రజిత కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, హౌసింగ్ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి మహిళలే మూల స్తంభాలు



**పుట్టపర్తి, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కేక్ కట్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి ప్రతి మహిళకు నా తరఫున కూటమి ప్రభుత్వం తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళలు సమాజాభివృద్ధికి మూల స్తంభాలు లాంటివారని కొనియాడారు. కుటుంబాన్ని నిర్మించడంలోనే కాకుండా దేశ నిర్మాణంలో కూడా మహిళల పాత్ర ఎనలేనిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పెద్ద పీట వేసిందని తెలిపారు. ఒక మహిళ సాధికారత పొందితే ఆ కుటుంబం ఎంతో ముందుకు పోతుందన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. మహిళలకు భద్రత ఆరోగ్యం విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని తెలిపారు. ఇంటికి పరిమితమైన మహిళను చట్టసభలకు పంపి మహిళల హక్కుల కోసం సంక్షేమం కోసం పనిచేసే విధంగా వెసులుబాటు కల్పించిన ఏకైక ఘనత తెలుగుదేశం పార్టీకి, అన్న ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు.

# మార్కెట్ యార్డ్ పనులకు మంత్రిచే శంకుస్థాపన



**పుంగనూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పుంగనూరులో 2029 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పుంగనూరు వ్యవసాయ మార్కెట్‌లో తాగు నీటి వసతి, సిసి రోడ్లు, చింతకాయ వ్యాపారస్తులకు, వ్యవసాయ రైతుల కూరగాయల వితరణకు సంబంధించిన షాప్ రూమ్‌ల ఏర్పాట్లపై సమావేశమైన మంత్రి మాట్లాడుతూ త్వరలోనే వ్యవసాయశాక మంత్రితో మాట్లాడి ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇది వరకు పుంగనూరు మా గడ్డ అని చెప్పిన నాయకులకు రానున్న పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు ఏకమై కూటమి గెలుపుతో తగిన రీతిలో బుద్ధి చెబుతారని, ప్రజలకు మోసం చేసిన గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పుంగనూరులో టిడిపి సమావేశాలు కూడా జరగనివ్వలేదని ఐతే కేవలం రూ.6 వేల ఓట్లతో నియోజకవర్గం గెలిచినా రానున్న 2029 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. సమావేశంలో ఇంచార్జి చల్లా బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్‌టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**పలమనేరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గంగవరం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులకు వేణుగోపాల రెడ్డి, శ్రీనివాసులు, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్ భాష, డాక్టర్ లహరి, మండల ఎస్‌టియు మహిళా కన్వీనర్ షెహజాది, మండల ఉపాధ్యాయిలు ఎస్‌టియు సంఘ సభ్యులు కుబేరనాయుడు, బాలకృష్ణ, రామ్మూర్తి, ఏసురత్నం విజయ్ కుమార్, అరునేశ్వరయ్య, బాల సుబ్రమణ్యం, దాము తదితరులు పాల్గొన్నారు. అందరూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని వారు దేశాభివృద్ధికి వెన్నెముక లాంటి వారని తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంగమాంబ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పలమనేరు రూరల్ మండలంలోని కోల మాసన పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న దిగువ కల్లాడు గ్రామంలో వెలసియుండు గంగమాంబ సర్కిల్ వద్ద శ్రీ ఆరిమాను గంగమాంబ జాతరలో పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడకు విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి ఘన స్వాగతం పలికి బ్యాండ్ వాయిద్యాలతో ఆహ్వానించి ఆరిమాను గంగమాంబ తల్లిని భక్తిశ్రద్ధలతో మాజీ ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, బాలాజీ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, చెంగారెడ్డి, విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం




**రామసముద్రం, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి కీలక పాత్రపై అవగాహన కల్పించారు. మహిళలు విద్య, ఉద్యోగాలు, సామాజిక రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళల అభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో తెలిపారు. వివిధ రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలను కొనియాడారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళల సేవలను ప్రశంసిస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, కార్యాలయ సిబ్బంది, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా

# స్వచ్ఛభారత్‌లో మహిళలది కీలకపాత్ర



**పలమనేరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్వచ్ఛ భారత్ సాధనలో మహిళలది కీలకపాత్ర అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ప్రధాన కార్యదర్శి పుష్ప అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అన్నారు. ఇంటి నుంచి దేశం వరకు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ద గలిగే శక్తి మహిళలకే ఉందన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ మాధవి, డాక్టర్ రజని మాట్లాడుతూ... పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లులదేనన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకెళుతున్నా అక్కడక్కడ జరిగే అమానుషాలు బాధాకరమన్నారు. ఈ సందర్భంగా 20 మంది పారిశుద్ధ్య కార్మికులను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు, జెటిడి నిర్వాహకులు ధనంజయ, రామకృష్ణప్ప సంయుక్తంగా సత్కరించి వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, చంద్రశేఖరయ్య, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, నాగశివ, జ్ఞానేశ్వర్, కుబేర నాయుడు, అమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**పెద్దపంజాణి, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునిలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి మాట్లాడుతూ మహిళ సాధికారత కొరకు, మహిళలను అన్ని రంగాలలోనూ వివక్ష లేకుండా ప్రోత్సహించుట కొరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకగా జరుపుతున్నారని తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాలలో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయినుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇందిరా గురుదేవి, తేజోవతి, పహిమున్నిసాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం నందు బాబు రెడ్డి, నాగరాజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టిడిపి వార్డు సభ్యుడు



**పెద్దపంజాణి,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలంలోని పెదకాపల్లి పంచాయతీ ఆకులువారి పల్లి గ్రామం నుండి టిడిపి వార్డు సభ్యుడు వెంకట్ రమణ ఆదివారం మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే తాము తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ విజయానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. అలాగే డిసెంబర్ 21న జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు గాను మండలంలోని పెద్దకాపుపల్లి పంచాయితీ జిట్టంవారి పల్లి గ్రామం, ముదిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన 13 మంది యువకులపై అక్రమ కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 41ఏ నోటీసులు ఇచ్చి పంపిన నేపథ్యంలో నేడు వారిని మరొకసారి మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ కలిసారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పోరాటమే శరణ్యం



**కడప, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా మృత్యుం జయకుంటలో ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి నేతృత్వంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, మహిళ రక్షణ కోసం పోరాటాలు మహిళలపై హింసకు వ్యతిరేకంగా న్యాయమైన, శాంతియుతమైన సమాజం కోసం గౌరవప్రదమైన జీవనం కోసం ప్రతి మహిళ నడుం బించాలన్నారు. కార్యక్రమంలో భాగ్యమ్మ, వరలక్ష్మి, ఉమాదేవి, సుబ్బమ్మ, షమీం, గంగమ్మ, గంగాదేవి, సావిత్రి, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, లావణ్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు




**కడప,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** యుద్ధాలు వద్దు ప్రపంచ శాంతే ముద్దు అన్న సందేశంతో కడప చిన్న చౌక్‌లో ఉన్న హోలీ జీసస్ క్రైస్ట్ కెథిడ్రల్ చర్చిలో బిషప్ డా కె శామ్యూల్ బాబు శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రస్తుతం అమెరికా, రష్యా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు పరస్పరం చేసు కుంటున్న దాడుల నేపథ్యంలో అమాయక ప్రజల ఆస్తులు, ప్రాణనష్టం తప్ప ఒరిగేదే మీ ఉండదన్నారు. క్రీస్తు మార్గంలో నడుస్తున్న క్రైస్తవ సంపన్న దేశాలు ఇలాంటి యుద్ధాలు మానుకొని ప్రపంచ శాంతికి సహకరించాలని హితవు పలికారు. ఇప్పటికే ఎంతో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై యూఎన్ ఓ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో రెవ డా మల్లెం విజయ భాస్కర్, బిషప్ కె దానం, రెవ డా కె డేవిడ్ రాజు, చల్లా సుధాకర్, బి జాన్ రెవ డా కె జాన్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలలో ఆదర్శనీయం స్వాతి చక్రపాణి

## - ఆమె సేవలకై అవార్డు ప్రదానం చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**మదనపల్లె,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సేవా కార్యక్రమాలలో మహిళ లోకానికి డాక్టర్ స్వాతి చక్రపాణి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలు ప్రశంసించారు. ఆదివారం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. మదనపల్లి కేంద్రంగా ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికై కృషి చేస్తూ, ఆనంద నిలయం వృద్ధాశ్రమంతో వృద్ధులు అలనా పాలన చూస్తున్న డాక్టర్ స్వాతి చక్రపాణి సేవలు అమోఘమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో వందలాది మందికి నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచారన్నారు. అంతేకాకుండా మహిళలకు టైలరింగ్ శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం ద్వారా వారికి స్వయం ప్రతిపత్తి కల్పించారని గుర్తుచేశారు. అనేక అవార్డులు అందుకోవడమే ఆమె సేవలకు నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ధాత్రి ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మహిళా దినోత్సవం వేళ ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాలలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆమె స్పష్టం చేశారు.

# ఉప్పొంగిన మహిళా చైతన్యం

## - వాకథాన్‌లో అడుగులు కలిపిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి




**మదనపల్లె, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లె వీధుల్లో మహిళా చైతన్యం వెల్లివిరిసింది. అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన మహిళా వాకథాన్ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళా శక్తిని చాటేలా వారి భద్రత పట్ల అవగాహన కల్పించేలా నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మిషన్ కాంపౌండ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. మహిళలతో కలిసి అడుగులేసిన ఎస్పీ 2 కిలోమీటర్లు నడిచి వారిలో ఉత్సాహాన్ని నింపారు. బిటి కళాశాల వరకు సాగిన వాకథాన్ అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలను ఏడిపిస్తున్న ఆకతాయిలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులు చేసిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదన్నారు. మహిళలకు ఏ సమయంలోనైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ఏ శక్తినైనా అణిచివేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. శక్తి టీమ్స్, శక్తి యాప్, 112 నంబర్ సేవలను మహిళలు వినియోగించుకోవాలన్నారు. వాకథాన్‌లో చురుగ్గా పాల్గొని లక్ష్యాన్ని చేరుకున్న 10 మంది మహిళలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలను, బహుమతులను అందజేస్తూ స్ఫూర్తిని నింపారు. బహుమతులు అందుకున్న వారిలో విద్యార్థినులతోపాటు గృహిణులు కూడా ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, సీఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, అధిక సంఖ్యలో మహిళలు, పోలీసులు పట్టణ వాసులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాల్లో తనిఖీలు



**మదనపల్లె, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాల్లో, రేషన్ షాప్స్‌లో శనివారం, ఆదివారం ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించారు. స్టోర్ రూమ్‌లో తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల వివరాలను ఆరా తీశారు. ప్రతిరోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు జరుగుతున్న మెనూ తీరును అడిగి తెలుసుకుని విద్యార్థుల ద్వారా వాటిని సక్రమంగా అందిస్తున్నది లేనిది పోల్చి చూశారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు జరుగుతున్న మెనూలో ఏదైనా ఒక వంట మార్పుకు పిల్లలు కోరితే సూచిస్తామని తెలుపగా పొంగల్‌కు ప్రత్యామ్నాయంగా ఎగ్ రైస్ అమలు చేయాలని ఆదేశించారు. కోడిగుడ్డు ఇవ్వడంపై కోతను పెడుతూ ఉండటంపై వార్డెన్‌పై మండిపడ్డారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి ఉత్తమ ఫలితాలతో మంచి భవిష్యత్తును చేరుకునే విధంగా ఎదగాలని సూచించారు. హాస్టల్స్‌లో గాని అంగన్వాడీ కేంద్రాల్లో కానీ, రేషన్ షాప్స్‌లో ఏదైనా సమస్య ఉన్న ఫుడ్ కమిషన్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్‌కి ఆధారాలతో సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మదనపల్లెలో అంగన్వాడీ వ్యవస్థ వెల్ఫేర్ హాస్టల్స్‌లో, రేషన్ షాప్స్‌లో పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని దీనిపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

# మిట్స్ వర్సిటీకి డిజిటల్ స్కిల్లింగ్ ఎక్సలెన్స్ అవార్డు

## - ఛాన్సలర్ డాక్టర్. ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం




**మదనపల్లె/ కురబలకోట, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక (డిజిటల్ స్కిల్లింగ్ ఎక్స్ లెన్స్ అవార్డు) లభించినట్లు ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో మిట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్ డిజిటల్ భారత్ టాలెంట్ కాన్ క్లేవ్-2026 కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ(మెయిటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమంలో భాగంగా అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు. అవార్డు అందుకోవడం తమ యూనివర్సిటీకి గర్వకారమన్నారు. అవార్డు అందజేసిన నాస్కామ్ సంస్థకు మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న కనుమలో గంగమ్మ జాతర ఏటా వైభవంగా జరుగుతుందని, అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బసినికొండ పంచాయతీలో వెలసిన శ్రీ కనుమలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం, ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైయస్సార్ సిపి నాయకుల ఆహ్వానం మేరకు పట్టణ వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా నిస్సార్ అహమ్మద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో జింకా చలపతి, ఆర్ఐ రమణా రెడ్డి, మయూరి రఘునాథ్ రెడ్డి, రిచీ, నాగార్జున, శంకర్ నాయక్, చిప్పిలే మల్లికార్జున రెడ్డి, చలపతి, ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎస్.రెడ్డీ సాహెబ్

**మదనపల్లె, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. పట్టణం సిటిఎం రోడ్డు శివాజీ నగర్ వెలసిన శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా, పూజలు, జపాలు, హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, శివాజీ నగర్, చీకలగుట్ట ప్రజల ఆత్మీయ ఆహ్వానం మేరకు మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ భక్తుల నమ్మకం, విశ్వాసానికి ప్రతీకగా శ్రీ పోలేరమ్మ తల్లి నిలుస్తుందని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు మహబూబ్ పీర్, శరత్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ద్వారకనాథ్ రెడ్డి, ఎస్కే రెడ్డప్ప, ఇస్మాయిల్ గంగరాజు, గురు భాస్కర్, అశోక, నాగరాజు వెంకటేష్ తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# మహిళలకు గుర్తింపు, గౌరవం పెరగాలి

## - మహిళా దినోత్సవంలో చైర్ పర్సన్ మనూజా రెడ్డి

## - మహిళలతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి - డాక్టర్ ఎన్ ముని గోపాలకృష్ణ



**మదనపల్లె,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ ముని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక బెంగళూరు రోడ్డు జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, విధాత చిత్రం కథానాయకుడు నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, రచయిత ఏ సురేష్, దర్శకులు మణికంఠ రాజేంద్ర బాబు, విగ్రహ దాత కాలువ కృష్ణమూర్తి నటీనటులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డిని సన్మానించారు. అదే విధంగా డాక్టర్ అప్పినపల్లి, రచయిత ఏ.సురేష్, దర్శకుడు మణికంఠ రాజేంద్ర బాబు, చిత్రంలోని నటి నటులతోపాటు, దాశయం ఫౌండేషన్ అధ్యక్షుడు జి.భాను ప్రకాష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీ తోనే సృష్టి ముడిపడి ఉందని, మహిళలతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందు తుందన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఆదరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ మదనపల్లెలో మొదటి మహిళా చైర్ పర్సన్‌గా ఐదేళ్లు బాధ్యతలు నిర్వర్తించడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. సమాజంలో ఇంకా మహిళలను కించపరచు తున్న సంఘటనలు కలిసి వేస్తున్నాయని ఈ పరిస్థితులు మారాలన్నారు. మహిళలకు సమాజంలో గుర్తింపు, గౌరవం పెరగాలని ఆకాంక్షించారు. విధాత చిత్ర నిర్మాత డా.అప్పినపల్లి మాట్లాడుతూ పెద్దలందరి సహాయ సహకారాలతోనే ఈ చిత్రాన్ని పూర్తిచేసి విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. పలువురు సీనియర్ సిటిజన్స్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ నేడు మహిళలు ముందున్నారని, రాజకీయాల్లోనూ రాణిస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఉండటం సంతోషంగా ఉందన్నారు.

పోరాట పటిమతో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్, సలహాదారులు ప్రొఫెసర్ శ్రీనివాసులు, డా.గొల్లపూడి తిరుపతి రావు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్మోహన్, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ కోశాధికారి తిమ్మయ్య, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి, మరసం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధర్ ఆచారి, సురభి హేమలత, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి, నాగ భూషణం, సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి

## - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి - దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

## - విప్ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**కడప,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా యంత్రాంగం, డీఆర్డీఏ సెర్ప్, మెప్మా, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మేడా కన్వెన్షన్ సెంటర్ హాలులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రభుత్వ విప్ కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలో 2025-26కి సంబందించి మెప్మా, డీఆర్డీఏ స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల పంపిణీ కింద రూ.2315.19 కోట్ల మెగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమానంతరం జిల్లా మహిళా అధికారులను, డ్వాక్రా సంఘాల వ్యాపారవే త్తలను, మహిళా అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మహిళల సాధికారత సాధనలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారత కోసం 1995-96లో మొదటి సారి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడు తూ దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు మహిళలు వత్తిడి తగ్గించుకోవాలన్నారు. పంజాబ్‌లో మగవారు ఆడవారు సమానంగా పనిచేస్తారన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో మహిళల భద్రతకు అధ్యధిక ప్రాముఖ్యత నిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. మహిళల సేఫ్టీ సెక్యూరిటీకి ప్రాధాన్యతనిస్తూ శక్తి టీమ్‌లు, కౌన్సిలింగ్‌ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మహిళల భద్రతపై దాదాపు రెండు లక్షల మహిళలతో పోలీస్ సిబ్బంది వారు మాట్లాడి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింద న్నారు. మహిళల సంరక్షణ కోసం పోలీస్ శాఖ సదా మీ సేవలో ఉంటుందన్నారు. మహిళల భద్రత కోసం112 కాల్ సెంటర్‌కు పాన్ చేసి తమ సమస్యలను తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గౌరవం, భద్రత, సమానత్వం మహిళలకు ఎంతో అవసర మన్నారు. మహిళలు ఆర్థిక వేత్తలుగాఎదగాలన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పి.డి రమా దేవి మెప్మా పిడి కిరణ్ కుమార్, డిఆర్‌డిఏ పిడి రాజ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం చాంద్ భాష, కార్పొరేషన్ రాకేష్ చంద్ర, నగర కార్పొరేటర్లు అరుణ ప్రభ, లక్ష్మీదేవి, జ్యోతి, స్వప్న, జిల్లా అధికారులు, డ్వాక్రా గ్రూప్ సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లా

# మన స్వయం కృషే మన ఆదాయం!



**కలికిరి, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ధరణి హోటల్ సమీపంలో పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వెస్టేజ్ కంపెనీ వ్యాపార అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడు తూ.. వ్యాపారం ద్వారా ఒకరికొకరు సహాయకారిగా ఉండండి.. మీ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోండి అని అవగాహన కల్పిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెస్టేజ్ ప్రొడక్షన్ వ్యాపార రంగ నిష్ణాతులు కిషోర్ వెస్టేజ్ ఉత్పత్తుల గురించి అవగాహన కార్యక్రమంలో కల్పించారు. తినే ఆహారం, పీల్చే గాలి వల్ల ఆకస్మిక మరణాలు వ్యాపిస్తున్నాయి. 13 రకాల విటమిన్స్ మినరల్స్ అవసరం. పౌష్టికాహారం రాచ వైద్యం, అవిసె గింజలు నూనె, చక్కర వ్యాధి, వేపగింజల నూనె, దంప్పుడు బియ్యం నూనె వాడాలి. రసాయనాల తగ్గించే పదార్థాలు ఉపయోగించాలి. అంతర్జాతీయ పదార్థాలు రూ.5500 కోట్ల టర్నోవర్ 11 దేశాల్లో వ్యాపారం. 9 రకాల వ్యాపారం. పారన్ పండ్. 31 దేశాలు యాత్ర సౌకర్యం. కార్ పండ్, కెమికల్ లేని నూనెలు వాడమని చెప్పాలన్నారు. మీరు కాబోయే వ్యాపార దిగ్గజాలు. మూడు తరాలకు బెనిపెట్ అందుతుంది. కార్యక్రమంలో ప్రసాద్, యుసిడి భువనేశ్వరరెడ్డి ,సిల్వర్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ ఫుడ్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవం




**పీలేరు, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానికంగా ఉన్న హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్లాంట్ ఇన్‌చార్జ్ పి.శివశంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా పాల సేకరణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న 111 మంది మహిళా ప్రతినిధులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్లాంట్ ఇన్‌చార్జ్ పి.శివశంకరయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. పాల సేకరణ కార్యకలాపాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన అభినందించారు. మహిళా రిజర్వేషన్ విషయానికి వస్తే దేశంలో 33 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్నప్పటికీ, హెరిటేజ్ సంస్థలో మహిళలకు 44 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తూ మహిళా సాధికారత దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మహిళా ప్రతినిధులు కూడా ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థ తమకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలపడేందుకు సహకరిస్తోందని తెలిపారు. సంస్థతో అనుబంధంగా ఉండటం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ స్వరణ్ రాజ్, హెరిటేజ్ పాల సేకరణ మహిళా ప్రతినిధులు, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ పీలేరు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి మానసిక దృఢత్వం అవసరం

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం




**కడప,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐఎంఏ హాల్ నందు బిజెపి కడప జిల్లా మోర్చా మహిళా అధ్యక్షురాలు ఎన్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ అతిథిగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో మానవుల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా మహిళ మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుందన్నారు. శనివారం అనంతరం బిజెపి జిల్లా మోర్చా మహిళా అధ్యక్షురాలు ఎన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ నేడు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు సైతం అత్యాచారానికి గురవుతున్నారని వాపోయారు. పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండా లంటే మహిళలు బాగుండాలని తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ దేవతలు ఉంటారని మన పురాణాల్లో ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు శశిభూషణ్ రెడ్డి,చేకూరి శారదా, సుష్మ, జయలక్ష్మి, షకీలా బేగం, డాక్టర్లు కళ్యాణి, రవికుమార్, బిజెపి నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ - మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు: జిల్లా ఎస్పీ**

**- సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం: ఎమ్మెల్యే - మదనపల్లెలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**మదనపల్లె,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు ఎప్పటి నుంచో విశిష్ట స్థానం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మదనపల్లె పట్టణంలో గోల్లపల్లి బైపాస్ రోడ్డులోని ఆర్.ఆర్.గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ భాషా తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని, 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని ప్రకటించిన తర్వాత ప్రతి సంవత్సరం ప్రత్యేక థీమ్‌తో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరం గివ్ టు గైన్ థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు ఎప్పటి నుంచో విశిష్ట స్థానం ఉందని తెలిపారు. లక్ష్మీనారాయణ, సీతారామ, రాధాకృష్ణ వంటి పేర్లలో ముందుగా మహిళకు ప్రాధాన్యత ఇవ్వడం మన సంస్కృతిలో ఉన్న గొప్పతనాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచే మహిళలకు సమాన హక్కులు కల్పించబడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మహిళలకు ఇచ్చిన గౌరవం ఎంతో విశిష్టమని తెలిపారు. అన్నమయ్య జిల్లా లోని గ్రామీణ ప్రాంతాలలోని ఎస్‌హెచ్‌జి లకు బ్యాంక్ లింకేజి పథకం ద్వారా 2025 ఆర్థిక సం.నకు గాను స్వయం సహాయక సంఘ సభ్యులు తమ జీవనోపాధులు మెరుగు పరుచుకోవడానికి బ్యాంక్‌లు ద్వారా ఋణాలు మంజూరు చేయడం జరుగుచున్నదని, ఇందుకు సంబంధించి 2025-26 సం.నకు 16,133 సంఘాలకు రూ.1444.71 కోట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగినది. 79 మందికి రూ.12.56 కోట్లు మంజూరు చేయడం జరిగినదని అన్నారు. సురక్షితమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి సంస్కారాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులను నివారించాలంటే కుటుంబ స్థాయిలోనే అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు. గగ్రామ స్థాయికి వెళ్లి మహిళల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని మారుమూల గ్రామాల వరకు వెళ్లి మహిళల సమస్యలను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, అలాగే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి విజయవంతం చేయడంలో మహిళల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలపై లేదా చిన్నపిల్లలపై ఎటువంటి అన్యాయం జరిగినా దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. ౦చి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధి కోసం మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని మదనపల్లి శాసన సభ్యులు పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజ నిర్మాణం వరకు మహిళల సేవలు అపారమని, మహిళలే కుటుంబానికి ఆధారం, సమాజానికి మార్గదర్శకులని తెలిపారు.ప్రతి విజయం వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం, కృషి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లి, చెల్లి, భార్యగా మహిళలు కుటుంబాన్ని సమగ్రంగా నిలబెడతారని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి-సెర్ప్, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 120 మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నతి (పిఎంఎజెఏవై) ఋణాల పంపిణీ కింద రూ.1,72,50000, 2025-26కి బ్యాంకు లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, మెప్మా, మహిళా ఎంటర్ పెన్యువార్స్‌కు గాను 28,678 స్వయం సహాయక సంఘాలకు రూ.2190.24 కోట్ల మేగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వెలుగు స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని అలరింపజేసింది.

అనంతరం వివిధ శాఖల మహిళా అధికారులకు, ఉద్యోగులకు, ఎన్జీవోలకు, స్వచ్ఛంద సంస్థల మహిళలు, స్వయం సహాయ సంఘాల మహిళలకు, విద్యార్థినులకు షీల్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, హార్టికల్చర్ అధికారిని సుభాషిని, డిఆర్‌డిఏపి డి నాగేశ్వరరావు, మెప్మా పీడీ లక్ష్మి, డాక్టర్ కోటీశ్వరమ్మ, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మంజుల, పిఓఆర్‌డి ఎన్జీవో లలితమ్మ, వెలుగు ఎన్జీవో భాగ్యలక్ష్మి, చైతన్య చిల్డ్రన్స్ హోమ్ ప్రతినిధి కవిత, జిల్లా అధికారులు,వివిధ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ప్రపంచ మహిళా దినోత్సవం




**చిత్తూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చిత్తూరు నగరంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఏపీ ఎన్జీ, జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు ఎన్జీవో భవనంలో ఏపీ ఎన్జీ, జివో జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు, కార్యదర్శి రమేష్, మహిళా జిల్లా అధ్యక్షురాలు బిఆర్ సుజాత ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా అధికారులు పద్మమ్మ, పట్టు పరిశ్రమల శాఖ జెడి పద్మజ, జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి, పౌరసరఫరాల శాఖ అరుంధతి, నీటిపారుదల శాఖ నిరోషా బ్యాంక్ ఆఫీసర్ హాజరై మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలో వివరించారు. మహిళలు సమాజంలో ఎలా ఎదగాలి, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రస్తుత సమాజంలో జరిగే అక్రమాలను జయించడానికి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ క్రమంలోనే మహిళా విభాగానికి పాత పోటీలను నిర్వహించి గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏపీ ఎన్జీ జీవో చిత్తూరు తాలూకా కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**నాయుడుపేట,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వేమా స్కూల్ నందు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను పదిమందిని ఎంపిక చేసి సన్మానించడం జరిగింది. నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య అధ్యక్షతన మహిళా దినోత్సవ వేదిక అధ్యక్షురాలు రొటీరియన్ కుసుమకుమారి ఆధ్వర్యంలో ఎక్సయిజ్ సిఐ అరుణ్ కుమారి, నాయుడుపేట మున్సిపాలిటీ మేనేజర్ ఉరుకుందమ్మ,అమ్మ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి, జడ్పీ హైస్కూల్ ఎస్ ఏ ఇంగ్లీష్ స్నేహలత, శంకర్ లాల్ నపియా దేవి.వేమా కాలేజ్ కరస్పాండెంట్ సునీత కు శాలువాలు కప్పి మెమొంటోస్ ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా నేడు భూమి మీద కాక ఆకాశ హద్దులు దాటి అనేక విజయాలు వారి ఖాతాలో వేసుకోవడం జరిగింది. మనమందరం చూస్తున్నాము. మహిళలకు మనమందరము అండగా ఉంటే మరి ఎంతో విజయాలు సాధించి ప్రపంచానికే ఒక మార్గదర్శకులుగా ఉంటారు. ఇంటిలో ఒక స్త్రీ ఏ విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబాన్ని చక్కబెడుతుందో అలాంటి స్త్రీకి విజయం సాధించే దానికి మనమందరం ప్రోత్సహిస్తే మరెన్నో విజయాలు సాధించగలరని అలాంటి వారిని గౌరవించడం చాలా ఆనందంగా ఉందని మీరు మరింత ఉన్నత స్థాయి ఎదిగి మరెందరకు ఆదర్శంగా ఉండాలని కోరడం జరిగింది. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మేము ఇన్ని విజయాలకు మూల కారణమైన తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు కుటుంబ సభ్యుల అండదండలతో ఇది సాధించామని తెలిపారు. ఆయా రంగాల్లో ఎన్నో ఆటుపోటులతో ప్రతినిత్యం పోరాడుతూనే ఉంటామని దీనికి సమాజం కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయాల సాధిస్తున్నాము ప్రతి ఒక్క మహిళ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలంటే మరింత ఉన్నతమైన ఆలోచనలతో ముందడుగు వేయాలని విజయం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగితే మొదటలో ఎన్ని అవరోధాలు అవమానాలు వచ్చిన మొక్కపోని దీక్షతో సాధన చేస్తే ఎలాంటి పరిస్థితులైన సరే ఎదుర్కొని విజయం సాధించగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, గోపినాథ్, జనార్దన్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, హరిబాబు, చంద్రశేఖర్, ఖ.ఎ ప్రసాద్, శంకర్ లాల్, రామమోహన్ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ లేని ప్రపంచాన్ని ఊహించలేం!

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే కేవలం శుభాకాంక్షలు చెప్పుకోవడం మాత్రమే కాదని ఒక తరాన్ని నిర్మించడంలో మహిళలు పోషిస్తున్న పాత్రను గుర్తించడమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కస్తూర్బా కళా క్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె పురాణ ఇతిహాసాల్లోని మహిళల ఔనత్యం గురించి వివరించారు. ద్వాపర యుగంలో కృష్ణ పరమాత్ముడిని గెలిపించిన సత్యభామలా ఛత్రపతి శివాజీని మలచిన జిజియా బాయిలా తండ్రిని మించిన తనయగా రాజకీయాలలో రాణించిన ఇందిరా గాంధీలా ఒక అర్ధాంగిగా ఓ తల్లిగా తనయలా ప్రతి పాత్రలో తనదైన ముద్ర వేసేలా చరిత్రలో మన్ననలు పొందిన మహిళా మణులు నేటి మహిళా సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు కావాలని ఆకాంక్షించారు. అర్ధనారీశ్వరుడు అయి తనలో సగభాగం ఇచ్చిన శివుడు దగ్గర నుండి తల్లి పేరు ను ఇంటి పేరుగా పెట్టుకునా గౌతమి పుత్ర శాతకర్ణి వరకు స్త్రీమూర్తికి అసాధారణ ప్రాధాన్యత కల్పించిన ఉదంతాలు భారతీయ ఇచిన విలువ మన సంస్కృతిలో ఎన్నో వున్నాయంటూ మహిళలను ఉద్దేశించి ఉద్వేగభరిత సందేశం యిచ్చారు. “యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః” ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్న ఆర్యోక్తిని ఉటంకిస్తూ భారతీయ సంస్కృతిలో మహిళలకు యిచ్చే అత్యున్నత స్థానం మరియు వారికి ఇవ్వాల్సిన గౌరవ మర్యాదల గురించి వివరించారు. స్త్రీ లేకుండా సృష్టి లేదు. స్త్రీ లేకుండా జీవం లేదు స్త్రీ లేకుండా ఈ ప్రపంచాన్ని ఊహించలేం. అమ్మ అనే అక్షరంతో మొదలై. చెల్లి, భార్య, కూతురిగా ఎన్నో మజిలీలను దాటుకుంటూ మహిళ జీవితం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. తన ఆశలు, ఆకాంక్షల కంటే కుటుంబం, పిల్లల భవిష్యత్తుకై తన సర్వస్వాన్ని త్యాగం చేయగల నిస్వార్ధ గుణం మహిళలకు మాత్రమే వుందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలక్టర్ హిమాన్షు శుక్లా, నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజకుమారి మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## ఆధ్యాత్మికతలోనూ మహిళలదే అగ్రస్థానం

**- నెల్లూరు గ్రంథాలయ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి**

**నెల్లూరు,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గ్రంథాలయ కార్యాలయంలో ఆదివారం గ్రంథాలయ చాంబర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ తన తోటి మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. “సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, కేవలం మహిళలు గృహానికే పరిమితం కాకుండా, నేడు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సేవల్లోనూ, భక్తి మార్గంలోనూ మహిళలే ముందుంజలో ఉన్నారన్నారు. రాజకీయాలలో కూడా స్త్రీలు దైవ కార్యాల పట్ల ఎంతో ఆసక్తి చూపారని కొనియాడారు. ఇంకా మహిళలు అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రత్యేకంగా తెలియజేశారు. ఈసందర్భంగా గ్రంథాలయ కార్యలయానికి అమ్మ పర్నిచర్ వారి సహకారంతో కార్యలయానికి 100 కుర్చిలు అందజేశారని నేను అడిగిన వెంటనే ఇచ్చిన మోదట దాతగా అని ఆమె గర్వంగా కొనియాడారు. అదే విదంగా ప్రతిఒక్కరూ దాతలు ముదుకురావాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో సన్మాణగ్రహితలు శ్రీమతి రావూరు బుల్లెమ్మ తిరుమల తిరుపతి ఆస్టాన గాయకురాలు, శ్రీమతి పోతూరి అన్నపూర్ణ మహిళ కవయిత్రులు, డా శ్రీమతి దివ్య రెడ్డి, శ్రీమతి రావూరు బుల్లెమ్మ అడ్వకేట్, శ్రీమతి వందన ఉపాధ్యాయురాలు, గ్రంథాలయం సిబ్బంది సభ్యులు, స్థానిక మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి విద్యే కీలకం

**సెవెన్ హిల్స్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**రామచంద్రాపురం,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సమాజంలో మహిళల అభివృద్ధికి విద్య కీలకమని, సమ సమాజ స్థాపనలో మహిళలు కీలక పాత్ర పోషించాలని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత అన్నారు. మండలంలోని వెంకట రామాపురం గ్రామం వద్ద ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కళాశాల విద్యార్థినీలచే వెంకటరామాపురం గ్రామంలో మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాయల చెరువు కట్ట సమీపంలోని శ్రీశక్తి పీఠంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్త్రీ శక్తి చైతన్యంతో పునీతమైంది. సృష్టికి మూలమైన స్త్రీ శక్తిని గౌరవిస్తూ, లోకకల్యాణార్థం పీఠంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న సుమారు 200 మంది మహిళలకు పూజ్యశ్రీ మాతాజీ రమ్యానంద భారతి స్వామిని మహిళా భక్తులకు వస్త్రం, పసుపు కుంకుమలు, అత్యంత పవిత్రమైన శ్రీ యంత్రమును ప్రసాదంగా అందజేసి దీవించారు. భక్తులందరికీ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయిక

**20 ఏళ్ల తర్వాత కలవడం ఆనందంగా ఉంది**



**రామచంద్రాపురం, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005లో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక ఆనందదాయకమన్నారు. ఆదివారం మండలంలోని రాయల చెరువు కట్ట కింద ఉన్న రాయల మండపంలో పూర్వపు విద్యార్థులు అందరూ కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుని ఆప్యాయంగా యోగక్షేమలను అడిగి తెలుసుకు న్నారు. మధ్యాహ్నం విందు భోజనాలు, పాటల పోటీలు నిర్వహిం చారు. ఈ అపూర్వ కలయికలో 25 మంది పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ప్రతి ఏడాది పూర్వపు విద్యార్థుల కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు వినోద్ రాయల్, కిరణ్ కుమార్ రెడ్డిలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ**



**సూళ్లూరుపేట,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సూళ్లూరుపేటలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యంపై కీలక ప్రసంగం చేశారు. ఒకప్పుడు ఇంటి గడపకే పరిమితమైన మహిళ, నేడు అంతరిక్షాన్ని సైతం శాసించే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. వీరనారి రుద్రమదేవి తెగువను పుణికిపుచ్చుకున్న నేటి మహిళలు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, క్రీడాకారిణి పీవీ సింధు, సామాజిక సేవకురాలు సుధామూర్తి మహిళా లోకానికి ఆదర్శం. అలాగే, ఇటీవల జరిగిన ‘ఆపరేషన్ సిందూర్’లో భారతీయ వాయుసేన పైలట్ వింగ్ కమాండర్ వ్యోమికా ఎస్ వంటి వారు శత్రువులపై కచ్చితమైన దాడులు చేసి ఆకాశమే హద్దు అని నిరూపించారని, 1962లో సూళ్లూరుపేట నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి, మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించిన ప్రజలకు ఆమె శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలకు గానూ కేవలం 21 మంది(12 శాతం) మహిళా ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపీల్లో ముగ్గురు మాత్రమే మహిళలు ఉన్నారని ఆమె గుర్తుచేశారు. జనాభాలో సగం ఉన్న మహిళలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం దక్కాల్సిన అవసరం ఉందన్నారని, రాష్ట్ర మహిళలందరికీ ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా సాధికారతకు జగనన్న పెద్దపీట

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పట్టణంలోని కిలివేటి క్యాంపు కార్యాలయం నందు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహిళా ప్రజాప్రతినిధులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దివంగత మహానేత డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే దేశం మరింత సమానత్వంతో ముందుకెళుతుందని నమ్మి నామినేటెడ్ పదవుల్లో 50% మేర అవకాశాన్ని మహిళలకు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందని గుర్తు చేశారు. దివంగత మహానేత డాక్టర్ వై.యస్ రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఇరువురు ప్రతి పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అయ్యేలా అమలు చేశారని అన్నారు. మాజీ సీఎం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే పథకాల కంటే ఎక్కువ ఇస్తానన్న చంద్రబాబు మాటలను నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారని సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ ప్రజలను మభ్యపెడుతూ. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తామని చెప్పి చంద్రబాబు మోసగించడమే కాకుండా జీతాలు పెంచాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డెక్కితే వారిని నిర్ధాక్షణ్యంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి దిశ యాప్ ద్వారా గత వై.యస్.ఆర్.సీ.పీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే వారిని అయితే ప్రస్తుతం వీరికి రక్షణ కరువైందని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు ఓటూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట మండలం వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కట్టా భవాని శంకర్ రెడ్డి, ఓజిలి మండల ఎంపీపీ గడ్డం అరుణమ్మ , మాజీ నాయుడుపేట మాజీ ఏ.ఎం.సీ ఛైర్పర్సన్ ఒట్టూరు రాధాకిషోర్ యాదవ్, నాయుడుపేట వైస్ ఎంపీపీ నెలవల మమతా, పెళ్లకూరు వైస్ ఎంపీపీ సుధారాణి, మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, కౌన్సిలర్లు, వైయస్ఆర్సీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం జయరామయ్య, వైయస్ఆర్సీపీ నాయకులు పేట చంద్రారెడ్డి, బైనా మల్లికార్జున్ రెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం నాయకులు, వైయస్సార్సీపీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**- మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి వెల్లడి - ‘వెలుగు’లో ఘనంగా మహిళా దినోత్సవం**



**మదనపల్లె,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత, సమాన హక్కులు, ఆరోగ్యం, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేస్తూ వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక, గ్రామజ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర హాజరై తమ ప్రసంగాలతో మహిళలకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్ట పరిరక్షణల గురించి అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని పేర్కొన్నారు. కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. మహిళలు విద్యను ఆయుధంగా చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా వెలుగు సంస్థ ఎన్నో సంవత్సరాలుగా వికలాంగ పిల్లలు, వృద్ధ మహిళల సేవలో నిస్వార్థంగా పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని, సంస్థకు నిర్విరామంగా సేవలను అందిస్తున్న సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి దంపతులను అభినందించారు. సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక మాట్లాడుతూ మహిళల మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని వివరించారు. కుటుంబ బాధ్యతలు, సామాజిక ఒత్తిడులు మధ్య మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పరస్పర సహకారం, ప్రేమ, మద్దతు ఉంటే కుటుంబం, సమాజం మరింత బలంగా ఎదుగుతుందని తెలిపారు. వెలుగు సంస్థలో వృద్ధులు, పిల్లలకు అందిస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు.

## ముక్కంటి సేవలో ఇంగ్లాండ్ దేశస్తులు



**శ్రీకాళహస్తి,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం పరదేశీయులు సందడి చేశారు. సంప్రదాయ దుస్తులతో ఇంగ్లాండ్ దేశానికి చెందిన 25 మంది బృందంగా విచ్చేశారు. ముందుగా ఆలయంలో జరిగే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయం లోపల వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, శని భగవానుని, ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ఇక్కడి ఆలయ శిల్పకళ సౌందర్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. పురాతన కాలంలో నిర్మించిన గోపురాలు ఆలయంలో స్తంభాలపై చెక్కిన శిల్పకళలను చూసి ఆత్మానందాన్ని పొందారు.

## గణనాధుని సేవలో ఐఏఎస్ అధికారి తేజ్ భరత్



**కాణిపాకం, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఆదివారం కాణిపాకం విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం



**కాణిపాకం,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందుగల నిత్య అన్నదానం ట్రస్ట్‌కు బెంగళూరు వాస్తవ్యులు అచ్చుయ్ గోపీనాథ్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షలు డిడి రూపంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తివంతులుగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది!

### - మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు:** మహిళలు స్వయం శక్తివంతులుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని జడ్పీ బాలుర హైస్కూల్‌లో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ మహిళలు సదా గౌరవనీయులు. పురుషులతో సమానంగా ప్రతిభ కనబరుస్తూ అన్నిరంగాలలో దూసుకు వెళుతున్నా రన్నారని, స్వయం శక్తివంతులుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడటంతో పాటు, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువచ్చిన డ్వాక్రా గ్రూపుల వ్యవస్థ రాష్ట్ర మహిళల దిశను మార్చేసింది. మహిళల వంట కష్టాలు చూడలేక దీపం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అంతకుముందు సబ్ కలెక్టర్ హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఇంద్రాణి తదితరులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా 1683 స్వయం సహాయక సంఘాలకు, 238 కోట్ల రుణాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళా మణులను ఘనంగా సత్కరించడంతోపాటు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, మెప్మా సీఎంఎం ఫణికుమారి, మెడికల్ ఆఫీసర్ బ్యూలా గ్రేస్, సమైక్య అధ్యక్షురాలు, ఏపిఎంలు, వివోఏలు, ఆర్పీలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.




## టీటీడీకి రూ.70 లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విశాఖపట్నంకు చెందిన ఎన్ఆర్ఐలు త్రిపురనేని వెంకటరత్నం, మాధురి దంపతులు ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు. అదేవిధంగా ఆయన కుమారులు త్రిపురనేని విజయ్, త్రిపురనేని వినయ్‌లు కూడా శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల ప్రతినిధి పొట్లూరి నరసింహారావు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం, ఆర్థిక స్వేచ్ఛతో కుటుంబ వ్యవస్థ సుస్థిరం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ - సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం: ఎమ్మెల్యే ఆరణి





**తిరుపతి,మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సాధికారత, అభివృద్ధి, సమాజంలో వారి పాత్రను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల జీవితంలో ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఎంతో ముఖ్యమని, ఇవి ఉంటే కుటుంబం, సమాజం మరింత బలపడుతుందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా లక్షపతి దీదీ కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరచడం జరుగుతుందని చెప్పారు. తిరుపతి జిల్లాలో సుమారు 1.60 లక్షల లక్షపతి దీదీలు ఉన్నారని పేర్కొన్నారు. డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఆర్థిక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నదని చెప్పారు. గత ఏడాదిలో జిల్లాలో 10 వేలకుపైగా మహిళా పారిశ్రామికవేత్తలు తయారయ్యారని వెల్లడించారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి నెలకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఆదాయం పొందుతున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలో 14,600 స్వయం సహాయక సంఘాలు ఉండగా, వాటిలో రెండు లక్షలకుపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. గత 11 నెలల్లోనే సుమారు రూ.2,600 కోట్లకు పైగా రుణాలు మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ మహిళలు కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గతంలో మహిళలు ఇంటి పనులకు మాత్రమే పరిమితమై ఉండగా, నేడు విద్య, వైద్యం, పరిపాలన, సాంకేతిక రంగాలు సహా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా, కొన్నిచోట్ల మరింత ప్రతిభ కనబరుస్తూ దేశానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని పేర్కొన్నారు. మహిళలు ఇంజినీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, పోలీసు అధికారులు, పైలట్లు వంటి అనేక రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ , హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, క్లీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ స్రవంతి తదితరులు మాట్లాడుతూ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

యూనివర్సిటీ ఆవరణంలో డి ఆర్ డి ఏ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, మహిళా పోలీసు వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ, ఐసిడిఎస్ పీడీ, డీఈఓ, మెప్మా పీడీ, జీఎం ఇండస్ట్రీస్,ఎల్‌డీఎం, డిప్యూటీ కమిషనర్, జిల్లా అధికారులు, మహిళా పోలీసులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ప్రారంభం




**తిరుమల, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు 13వ తేది వరకు ఆరు రోజుల పాటు పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. శ్రీవారి దివ్యానుగ్రహంతో భారతదేశ వ్యాప్తంగా ఉన్న వేద, శాస్త్ర, ఆగమ, స్మార్త, ప్రబంధ పండితులను గుర్తించి, వారిని టీటీడీ పక్షాన పరీక్షించి, నగదు, శాలువా, విజయ పత్రికను అందించి గౌరవించేందుకుగాను 1969 సంవత్సరంలో శ్రీవేంకటేశ్వర వేద, శాస్త్ర, ఆగమ, విద్వత్ సదస్సును ప్రారంభించడం జరిగింది. 2020 వరకు 28 పర్యాయాలు జయప్రదంగా జరిపారు. నాటి నుండి నేటి వరకు వివిధ వైదిక విద్యల్లో సుమారు 4 వేల మంది పరీక్షలనిచ్చి ఈ సదస్సులో ఉత్తీర్ణులయ్యారు. ఈసారి సదస్సుకు దేశవ్యాప్తంగా 800 మందికి పైగా అభ్యర్థులు సదస్సుకు హాజరవుతున్నారు. వారిని పరీక్షించుటకు 100 మందికి పైగా సుప్రసిద్ధ పండితులు పరిక్షాధికారులుగా అభ్యర్థులను పరీక్షించనున్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ సభలో తిరుమల చిన్న జీయర్ స్వామి, మైసూరు దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానందతీర్థ స్వామీజీలు హాజరై అభ్యర్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉప కులపతి రాణి సదాశివమూర్తి, ఇతర పండితులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురు మృతి


### - నుజ్జునుజ్జయిన రెండు ద్విచక్ర వాహనాలు



**తిరుపతి, మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వేగంగా వస్తున్న బైకును మలుపు తిరుగుతున్న బైకు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనల్లో తిరువూరు యువకుల మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వడమాల పేట మండలం ఎస్‌బీఐపురం గ్రామానికి చెందిన గోపి కుమారుడు హరి(27) పుత్తూరు వ్యక్తిగత పనులు చూసుకొని స్వగ్రామం వెళ్లేందుకు బయలుదేరాడు. అదే సమయంలో కార్వేటినగరానికి చెందిన రవి(45) కూడా పుత్తూరు మండలం లోని ఏసీజె పెళ్లి సత్రానికి వెళ్లడానికి రోడ్డుకు అడ్డుగా వచ్చారు. మండల పరిధిలోని గొల్లపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో హరి, రవి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఆస్పత్రి వద్ద కన్నీరు మున్నీరు అవుతున్న కుటుంబ సభ్యుల పరిస్థితి వర్ణనాతీతం.

## ఎమ్మెల్సీ క్రీడా సాంస్కృతిక పోటీల్లో సత్తా చాటిన పుట్టపర్తి ఎమ్మెల్యే

### - 8 మెడల్స్ 2 విన్నర్స్ కప్పును అందుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**విజయవాడ(పుట్టపర్తి),మార్చి 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శాసన వ్యవస్థ ఆధ్వర్యంలో 2026లో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తన సత్తా చాటారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో విజయవాడలోని మున్సిపల్ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన పలు క్రీడలు టగ్ ఆఫ్ వార్, జావెలిన్ త్రో, షాట్ పుట్, టెన్నిస్, మ్యూజికల్ చైర్, టీకిల్ బాల్, టెన్నికాయిట్, షటిల్, బ్యాట్మింటన్ పోటీల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తన ప్రతిభను చాటి విన్నర్‌గా నిలిచారు. టగ్ ఆఫ్ వార్ క్రీడలో విన్నర్‌గా టెన్నికాయిట్ విన్నర్, షటిల్ బ్యాట్మింటన్, మ్యూజికల్ చైర్ టీకిల్ బాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచారు. అంతకుముందు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అంత్ర లక్స్ కన్వెన్షన్ హాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆట విడుపు 2026 ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రీడా సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు స్వయంగా పాడిన సినీ పాటలు, మిమిక్రీ, పలు నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ నవ్విస్తూ ఉత్సాహపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవతో పాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు కార్యక్రమానికి హాజరయ్యారు. అత్యంత ప్రతిభ చాటి పలు క్రీడల్లో రాణించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి 2 విన్నర్స్ కప్పులను, 8 రన్నర్స్ మెడల్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా అందుకున్నారు. క్రీడల్లో అద్భుతంగా రాణించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మంత్రులు పయ్యావుల కేశవ్ సవిత, అనిత, సంధ్యారాణి ప్రత్యేకంగా అభిందించారు. అలాగే సహచర మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూరను క్రీడల రాణిగా అభివర్ణిస్తూ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press, D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027